





# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక








పబ్లిష్ : తెలంగాణ | ఆదివారం 08 -06-2025 | సంపుటి : 01 సంచిక :179 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla




# కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్



- నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం
- రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు
- ముగ్గురు లేదా నలుగురు ప్రమాణం
- ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్

హైదరాబాద్,జూన్ 7(ఆకాంక్ష ):


తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు– దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు–, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది.

మిగతాది 2 లో...

# కాళేశ్వరం విచారణకు హాజరవుతా

## కాళేశ్వరం ద్వారా లక్ష ఎకరాలకు పైగా నీరందించిన ఘనత మాది

- కాళేశ్వరంపై ఎవ్వరికీ భయపడేది లేదు
- నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది
- విచారణకు వెళ్లడం ద్వారా నిజాలు నిరూపిస్తా
- మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి



హైదరాబాద్,.జూన్7(ఆకాంక్ష ):

కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతానని కాళేశ్వరం కమిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్‌కు తాము భయపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ ముందు వాస్తవాలను ఉంచుతామని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని తెలిపారు. బీజేపీకి ఎన్‌డీఎస్‌ఏ జేబు సంస్థలా మారిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్‌ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారె–స్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి

మిగతాది 2 లో...

# వచ్చే ఐదురోజులు వానలేవానలు

## వాతావరణ శాఖ చల్లటి కబురు



హైదరాబాద్,.జూన్7(ఆకాంక్ష ):

రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో వర్షాలు కురిశాయి. ప్రస్తుతం వర్షాలు ముఖం చాటేయడంతో.. మళ్లీ ఎండలు దంచికొడు తున్నాయి. భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30–40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం

మిగతాది 2 లో...

# సిఎం రేవంత్ రెడ్డి ఉదారత

## వినికిడి లోపం బాలికకు ఉచిత వైద్యం



హైదరాబాద్, జూన్7 (ఆకాంక్ష ):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. వినికిడి లోపం ఉన్న చిన్నారి లిఖితకు పూర్తి ఉచిత వైద్యం అందించేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వినికిడి లోపం కారణంగా బాధపడుతున్న నాలుగేళ్ల నేతావత్ లిఖితా శ్రీకి తక్షణం ప్రభుత్వ ఈఎన్టీ ఆస్పత్రిలో పూర్తిగా ఉచితంగా కాక్లియర్ ఇంఎ÷–లాంట్ సర్జరీ చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నలుగురు పిల్లలతో కలిసి ఆడుతూ పాడుతూ గడపాల్సిన ఆ పాపకు వినికిడి లోపం శాపంగా మారింది. ఎవరూ ఏం చెబుతున్నారో కూడా అర్థం కాక అమాయకంగా అలాగే ఉండిపోతోంది. ఆ పాపలో వినికిడి లోపాన్ని గుర్తించిన తర్వాత తల్లిదండ్రులు చికిత్స కోసం ఎంతోమంది వైద్యులను సంప్రదించారు. కాక్లియర్ ఇంఎ÷–లాంట్ సర్జరీ తప్పనిసరని చెప్పడంతో అందుకు అవసరమయ్యే ఖర్చును భరించే స్థోమత ఆ కుటు–ంబానికి లేదు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి రాగానే వెంటనే మానవత్వంతో స్పందించారు. త్వరగా ఆ పాపకు అవసరమైన పూర్తి వైద్యం ఉచితంగా అందించే ఏర్పాట్లు–చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైన చికిత్స జరిగి లిఖిత పూర్తిగా కోలుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

# బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

- ఎపి ప్రభుత్వం కేంద్రానికి డిపిఆర్ ఇచ్చింది
- సిఎం రేవంత్ కూడా జలవ నరుల శాఖను కలవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు




హైదరాబాద్,జూన్7(ఆకాంక్ష ):


బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్

మిగతాది 2 లో...

# రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ విషప్రచారం

## వాస్తవాలు-దుష్ప్రచారాలు..పై హరీష్ రావు పవర్‌పాయంట్ ప్రజెంటేషన్

- కాళేశ్వరంపై తప్పుడు ప్రచారాల గందరగోళం
- నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన ఘనత కెసిఆర్‌ది
- ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు



హైదరాబాద్,జూన్7(ఆకాంక్ష ):

రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వర ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం

మిగతాది 2 లో...

# తెలుగు రాష్ట్రాల్లో విషాద ఘటనలు:నదిలో గల్లంతయి ఏడుగురు యువకుల మృతి

## ఎపిలో ఒకరు, తెలంగాణలో ఆరుగురు మృత్యువాత



అల్లూరు/భూపాలపల్లి,జూన్7(ఆకాంక్ష ):

తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు చోట్ల రెండు విషాదాలు చోటు చేసుకున్నాయి. నదిలో ఈతకు వెళ్లిన యవకులు గల్లంతు అయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సీలేరు నదిలో సరదాగా నదీ స్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు ప్రవాహ వేగానికి కొట్టుకుపోయారు. అదే సమయంలో స్థానికులు గమనించి నదిలోకి యువకులను కాపాడేందుకు ప్రయత్నించారు. వీరిలో నలుగురు ఒడ్డుకు చేర్చగలిగారు కానీ, అభిలాష్ అనే యువకుడు మాత్రం గల్లంతయ్యాడు. చింతూరు మండలంలోని మోతుగూడెం సమీపంలో ఈ విషాదం సంభవించింది. నదిలో కొట్టుకుపోయిన యువకుడి ఆచూకీ కనిపెట్టేందుకు పోలీసులు గాలింపు చర్యలు

మిగతాది 2 లో...

# వచ్చే ఐదురోజులు వానలేవానలు

ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర ఇంటీ-రియర్ కర్నాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర వరకు సగటు- సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ద్రోణి బలపడిందని పేర్కొంది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. సోమవారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం నాడు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. బుధవారం నాడు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# తెలుగు రాష్ట్రాల్లో విషాద ఘటనలు

చేపట్టారు. ఇకపోతే అలాగే తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనూ ఆరుగురు నదీ స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజి ఎగువ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. గోదావరిలో స్నానానికి వెళ్లిన ఏడుగురు యువకులు ప్రమాదవశాత్తూ ప్రవాహవేగానికి కొట్టుకుపోగా.. ఒకరు మాత్రమే సురక్షితంగా బయటపడిగలిగారు. గల్లంతైన వారిలో నలుగురు యువకులు అంబటిపల్లికి చెందినవారు కాగా మిగతా ఇద్దరు కొర్లకుంట గ్రామస్థులు. కాగా, అంబటిపల్లికి చెందిన నలుగురూ ఒకే కుటుంబానికి చెందినవారని సమాచారం. ప్రమాద ఘటన గురించి తెలిసి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మహదేవపూర్ మండలం అంబటిపల్లి దగ్గరలో గల మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, గల్లంతైన వారిలో అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగు యువకులు పత్తి మధుసూదన్, పత్తి శివ మనోజ్, తొగరి రక్షిత్, కర్నాల సాగర్, ఉండగా.. కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులైన పండు, రాహుల్ గోదావరిలో ఈరోజు సాయంత్రం స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి గల్లంతు అయ్యారు. కాగా, విషయం తెలుసుకున్న మహాదేవపుర్ ఎస్ఐ పవన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు. గల్లంతమైన యువకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఇక, మేడిగడ్డ ఘటనపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధికారులకు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

# కాళేశ్వరం విచారణకు హాజరవుతా

జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీ-ఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీ-ఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే. తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత-చేవెళ్ల నీటి నిల్వ సామర్థం కేవలం 11 టీ-ఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థం 141 టీ-ఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు- కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో త- ÷-టటె-డు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు. అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు- ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు- పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు- మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం అని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.

# బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ- వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

# కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్

ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు- చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు- దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు- తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా చోటు ఇవ్వాల్సిందేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం. ఇప్పటికే కసరత్తు చేసిన పేర్లను పార్టీ అధిష్ఠానానికి నివేదించినట్టు- తెలుస్తోంది. ఈరోజు రాత్రికి లేదా రేపు ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చినట్లు- తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహుర్తాలు ఖరారు చేసినట్లు- సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహుర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.

# రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ విషప్రచారం

చేశారు. నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసికే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని, తాము చెప్పే విషయాలు నూటికి నూరుపాళ్లు నిజమన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు-వాస్తవాలు' అనే పేరుతో తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ- కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీ-ఎంసీల స్టోరేజీ కెపాసిటీ-, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయి. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టీఎంసీలు కేటాయించారు. తెలంగాణ గోదావరి



జలాలను ఏనాడూ 400 టీఎంసీలకు మించి వాడుకోలేదు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించకుండానే కాలువల తవ్వకం పనులు చేపట్టారు. 2007లో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు వ్యయాన్ని రూ.17 వేల కోట్లుగా చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభించకముందే 2011నాటికి అంచనా వ్యయాన్ని రూ.40 వేల కోట్లకు పెంచారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేది. కానీ, కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీ-ఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది. మేడిగడ్డ, అన్నరం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బుస్సాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్లలో 141 నీటి నిల్వ సామర్థం ఉంది. ఒక్క మల్లన్న సాగర్ లోనే 50 టీ-ఎంసీల నీటి నిల్వ ఉంటు-ంది. ఎస్సారెస్పీకి నీళ్లు రానపుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళ్లుంటాయి. ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ. వర్షాలు బాగా కురిసినపుడు ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు తెచ్చుకున్నట్లు వివరించారు. మిడ్ మానేర్ లో పంప్ చేసి నుంచి అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ వరకు నీళ్లు తెచ్చుకున్నం. కాళేశ్వరంలో అంతర్భాగమైన వీటి అంతటా లక్షల ఎకరాల్లో పంటలు పండినయి. కాళేశ్వరం ప్రాజెక్టులో కట్టిన మోటార్లతోనే అన్నపూర్ణకు నీళ్లొచ్చినయి. అన్నపూర్ణలో పెట్టిన మోటార్లతో రంగనాయక సాగర్‌కు నీళ్లొచ్చినయి. రంగనాయక సాగర్ మోటార్లతో మిడ్ మానేర్‌కు నీళ్లొచ్చినయి. మిడ్ మానేర్ మోటార్లతో మల్లన్నసాగర్‌కు, అక్కడి మోటార్లతో కొండ పోచమ్మ సాగర్‌కు నీళ్లొచ్చినయి. ఇదంతా కాళేశ్వరంలో భాగంగానే.. వ్యవస్థ అంతా పనిచేయడం వల్లనే లక్షల ఎకరాల్లో పంట పండింది. కాళేశ్వరం కింద ఒక్క ఎకరా పారలేదు అంటడు సీఎం రేవంత్ రెడ్డి. ఇక ఉత్తమ్ కుమార్ రెడ్డి అయితే, 50 వేల ఎకరాలు మాత్రమే సాగయింది అంటడు. ఇంకో కాంగ్రెస్ నాయకుడేమో లక్ష ఎకరాలే పారింది అంటడు. ఎవరి ఇష్టం వచ్చినట్లు- వారు, ఒక్కో నాయకుడు ఒక్కో లెక్క చెబుతడు. కాళేశ్వరం నీళ్లతో ఇప్పటి వరకు నేరుగా 98,570 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వల ద్వారా నింపిన 456 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 39,146 ఎకరాల కొత్త ఆయకట్టు-కు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2 మరియు నిజాంసాగర్ నీటితో నింపిన 2143 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 1 లక్షా 67 వేల కొత్త ఆయకట్టు- సాగయింది. ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2, నిజాంసాగర్ ప్రాజెక్టులకు కాళేశ్వరం నీరందించి 17 లక్షల 8 వేల ఎకరాల ఆయకట్టు-ను స్థిరీకరించడం జరిగింది. కాళేశ్వరం నీళ్లు కూడెల్లి వాగు, హల్దీ వాగుల ద్వారా 66 చెక్ డ్యాములతో మరో 20 వేల 576 ఎకరాలకు సాగునీరందిందని హరీశ్‌రావు అన్నారు.



# హెూరా హెూరీగా బీచ్ కబడ్డీ పోటీలు....

## ముందంజలో ఆంధ్రప్రదేశ్ జట్లు

## వాలీబాల్ సెమీ ఫైనల్స్ కు అర్హత

## నేటితో ముగియనున్న పోటీలు



**మచిలీపట్నం, ఆకాంక్ష :** మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ లో మసులా బీచ్ ఫెస్ట్ లో భాగంగా జరుగుతున్న ఆహ్వానపు వాలీబాల్ బీచ్ టోర్నమెంట్, 13వ జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ ఛాంపియన్ షిప్ క్వార్టర్ ఫైనల్స్ చేరుకున్నాయి. ఎంతో హెూరా హెూరీగా నువ్వా నేనా అన్నట్లు జరుగుతున్నాయి. శనివారం జరిగిన వాలీబాల్ మ్యాచ్ లలో పశ్చిమ గోదావరి జట్టుపై 2-0 తేడాతో గుంటూరు జట్టు విజయం సాధించింది. కృష్ణాజిల్లాపై 2-1 తేడాతో విశాఖపట్నం జట్టు గెలుపొందింది. పురుషుల విభాగంలో కడపపై 2-0 తేడాతో కృష్ణాజిల్లా, గుంటూరుపై 2-0 తేడాతో విశాఖపట్నం విజయం సాధించాయి. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న ఈ టోర్నిలో మహిళల విభాగంలో గుంటూరు, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, కృష్ణాజిల్లా జట్లు, పురుషుల విభాగంలో విశాఖపట్నం, శ్రీకాకుళం, గుంటూరు, విజయనగరం, కృష్ణాజిల్లా, కడప, తూర్పుగోదావరి జట్లు పాల్గొన్నాయి. పురుషుల విభాగంలో కృష్ణాజిల్లా, విశాఖపట్నం, గుంటూరు జట్లు సెమీ ఫైనల్స్ కు అర్హత సాధించాయి. ఆదివారంతో ఈ టోర్నీ ముగియనుంది.

**అతిధ్య ఏపీ జట్లు ప్రీ క్వార్టర్ ఫైనల్స్ కు అర్హత :**

కబడ్డీ పురుషుల విభాగంలో అతిధ్య ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రీ క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకోగా రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర జట్లు క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నాయి. కేరళ, గోవా, ఉత్తర?ండ్, తమిళనాడు, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ జట్లు ప్రీ క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నాయి. మహిళల విభాగంలో అతిధ్య ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రీ క్వార్టర్ ఫైనల్స్ కు అర్హత సాధించగా హర్యానా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ జట్లు క్వార్టర్ ఫైనల్స్ లో దూసుకుపోయాయి. వీటితో పాటు మహారాష్ట్ర, వెస్ట్ బెంగల్, తమిళనాడు, రాజస్థాన్, గోవా, మధ్యప్రదేశ్ జట్లు సైతం ప్రీ క్వార్టర్ ఫైనల్స్ చేరుకున్నాయి.

# మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ మరో రెండు రోజులు పొడిగించాలి



**మచిలీపట్నం, ఆకాంక్ష :** మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ మరో రెండు రోజులు పొడిగించాలని జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఆకాంక్షిస్తున్నారని జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డంరాజు తెలిపారు.ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సాధ్య సాధ్యాలను పరిశీలించి బీచ్ ఫెస్టివల్ పొడిగింపు పై ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటారని గడ్డం రాజు ఆకాంక్షించారు.

# బనగానపల్లె బైపాస్ నిర్మాణంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష సమావేశం



**బనగానపల్లె/నంద్యాల, ఆకాంక్ష జూన్ 7 :** బనగానపల్లె బైపాస్ నిర్మాణంతో బనగానపల్లె పట్టణం రూపు రేఖలు మారిపోతాయని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.. బైపాస్ నిర్మాణం బనగానపల్లె అభివృద్ధికి.. ఇది ఎంతగానో దోహదపడుతుందని.. కాబట్టి రైతులందరూ సంపూర్ణ సహకారం అందించి పనులు సజావుగా జరిగేలా తోడ్పాటునివ్వాలని మంత్రి రైతులను కోరారు.. నేడు బనగానపల్లె బైపాస్ నిర్మాణం గురించి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా బైపాస్ నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖాముఖి చర్చించారు.. ఈ కార్యక్రమంలో రెవిన్యూ మరియు ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు పాల్గొని రైతులకు ఉన్న సమస్యలను మంత్రి సమక్షంలో నివృత్తి చేయడం జరిగింది.. బనగానపల్లె పట్టణ అభివృద్ధికి బైపాస్ నిర్మాణం ఎంతో దోహదం చేస్తుందని, కాబట్టి బైపాస్ నిర్మాణానికి నిర్మాణానికి రైతులందరూ సంపూర్ణ సహకారం అందించి పనులు సజావుగా జరిగేలా తోడ్పాటు ఇవ్వాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి రైతులను కోరడం జరిగింది.. బైపాస్ నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు సకాలంలో చెల్లించేలా కృషి చేస్తానని, రైతులకు మంత్రి భరోసా ఇవ్వడం జరిగింది. బైపాస్ ఫేస్ 1 పనుల్లో భాగంగా బనగానపల్లె మరియు బత్తలూరిపాడు రైతులతో బైపాస్ నిర్మాణం గురించి, వారికి ఉన్న సమస్యల గురించి చర్చించి.. అధికారుల సమక్షంలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది.

# గోవింద నామాలతో మార్మోగుతున్న తిరువీధులు



**తిరుపతి, జూన్ 7 ఆకాంక్ష** ప్రతి శనివారం ఉదయం తిరుపతి పురవీధులు గోవింద నామాలతో మార్మోగుతున్నాయి.. శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి క్షేత్రంలో అడుగడుగునా భక్తి భావం పెంపొందించాలన్న సంకల్పంతో స్థానిక భజన మండలి కళాకారులు శ్రీవారికి ఎంతో ఇష్టమైన శనివారం రోజున నగర సంకీర్తన చేస్తున్నారు. వందమందికి పైగా భజన మండలి కళాకారులు ప్రతి శనివారం ఉదయం 5 గంటలకు సాంప్రదాయ వస్త్రాలతో నుదుటిపైన గోవింద నామాలతో స్థానిక గోవిందరాజస్వామి ఆలయం వద్దకు చేరుకుంటున్నారు. అక్కడి నుంచి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ తిరు వీధులలో నగర సంకీర్తన చేస్తు నగరంలో ఆధ్యాత్మిక శోభను తీసుకువస్తున్నారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి, వాసుదేవరెడ్డి, మునినాధ రెడ్డి, నాగేశ్వరరావు, కొండే చెంగారెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, విద్వాన్ కస్పా పద్మనాభం, మధు, మేకల గంగయ్య, మురళి, విగ్రహాల కళ్యాణి, కళావతి, పార్వతి, జయమ్మ, సుభద్రమ్మ, అరుణ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం బీచ్ కు జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావడానికి కృషి చేస్తాం:మంత్రి కొల్లు రవీంద్ర

**మసూల ఫెస్ట్ విజయవంతం చేయటంలో కృషి చేసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, సందర్శకులకు ధన్యవాదాలు.**

- పారా గ్లైడింగ్ ఎక్కినప్పుడు బీచ్ అందాలు మరింత శోభాయమానంగా కనిపించాయి..
- బీచ్ లో రక్షణ చర్యలు తీసుకోవడంలో అధికారులు చూపిస్తున్న శ్రద్ధ అభినందనీయం..
- ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కడ తలెత్తకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు..



**మచిలీపట్నం, ఆకాంక్ష:** మంగినపూడి బీచ్ ను దేశంలోనే ఒక గుర్తింపు గల బీచ్ గా తీర్చి దిద్దుతామని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మసూల బీచ్ ఫెస్ట్-2025 వేడుకల్లో భాగంగా మూడవరోజు శనివారం మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. మంత్రి తో పాటు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తదితరులున్నారు. ముందుగా మంత్రి రవీంద్ర పారా గ్లైడింగ్ చేశారు. అనంతరం మంత్రి రవీంద్ర మాట్లాడుతూ మంగినపూడి బీచ్ లో మసులా ఫెస్ట్ -2025 కు సందర్శకులు విశేషంగా లక్షలాది ప్రజలు నిత్యం తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. బీచ్ ఫెస్టివల్ లో భాగంగా ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్, పారా గ్లైడింగ్, హెలీ రైడింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. సాయంత్రం సమయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల ను వేలాదిగా తిలకించటం గర్వంగా ఉందన్నారు. పారా గ్లైడింగ్ అనుభవం ఎంతో బాగుందని, విహంగ వీక్షణం లో బీచ్ అందాలు మరింత శోభాయ మానం సంతరించుకున్నాయని తెలిపారు. బీచ్ లో రక్షణ ఏర్పాట్లపై అధికారులు తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు సైతం తలెత్తకుండా పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలు బాగున్నాయన్నారు.అనంతరం కయా కింగ్ పోటీలను మంత్రి రవీంద్ర తిలకించారు. ఈ సందర్భంగా అర్జున అవార్డు గ్రహీత , కయా కింగ్ కోచ్ జయంత కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.కయా కింగ్ క్రీడాకారులకు మంత్రి చేతుల మీదుగా జెర్సీలను అందజేశారు. ఇకపై ప్రతి ఏడాది ఈ బీచ్ లో కయాకింగ్ తదితర వాటర్ స్పోర్ట్స్ ను నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జాతీయ అంతర్జాతీయ పోటీలను సైతం మంగినపూడి బీచ్ లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు.బీచ్ లో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు.వైద్య శిబిరంలో అందుతున్న సేవలను గురించి తెలుసుకున్నారు.. అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు.వారు సమాధానం తో మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని టూరిజం హబ్ గా, స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దాలన్న సీఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పూర్వం నుంచి ఎంతో పేరున్న బీచ్ కు మరింత పేరు తీసుకువచ్చేలా బీచ్ స్పోర్ట్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్ క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారిలోని ప్రతిభను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ కు హబ్ గా మంగినపూడి బీచ్ ని తీర్చిదిద్దుతామన్నారు. బీచ్ వాలీబాల్, బీచ్ కబడి క్రీడల పట్ల ఇక్కడ ప్రజలు చూపుతున్న ఆదరణ మరువలేనిదని అన్నారు.రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలు కుదేలయ్యాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే సంక్షేమ, అభివృద్ధి పై దృష్టి పెట్టడంతో మన రాష్ట్రానికి పెట్టుబడులు తరలి వస్తున్నాయన్నారు. మంగినపూడి బీచ్ పేరు దేశమంతా మార్మోగిపోయేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. మచిలీ పట్నం నుండి బీచ్ వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని సందర్శకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు..




# నసంద్రమైన మంగినపూడి సముద్ర తీరం...

**మసులా బీచ్ ఫెస్టివల్ 3వ రోజూ రెట్టించిన ఉత్సాహంతో పర్యాటకుల సందడి..**

- వివిధ రకాల ఫుడ్ స్టాల్స్, అమ్యూజ్మెంట్ రైడ్స్, సాంప్రదాయ హస్తకళల స్టాల్లను పర్యాటకులు సందర్శించడంతో పెరిగిన రద్దీ..
- అధిక సంఖ్యలో బిర్యానీ, ఐస్ క్రీమ్ స్టాళ్లు..

**మచిలీపట్నం, ఆకాంక్ష :** మసులా బీచ్ ఫెస్టివల్ కు గత రెండు రోజులుగా తరలి వస్తున్న అశేష పర్యాటకులతో మంగినపూడి బీచ్ సముద్ర తీరంలో మూడవ రోజూ శనివారం కోలాహలం కొనసాగింది. వచ్చిన పర్యాటకులతో మంగినపూడి సముద్ర తీరం జనసంద్రాన్ని తలపించింది. వివిధ ప్రాంతాల నుండి ఉదయం నుంచే పర్యాటకుల తాకిడి మొదలైంది. మసులా బీచ్ ఫెస్టివల్ 3వ రోజూ రెట్టించిన ఉత్సాహంతో పర్యాటకుల సందడి చేశారు. ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా.. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా హెలీ రైడ్, పార గ్లైడింగ్ ను ఎక్కి సరికొత్త అనుభూతి చెందారు. వాటిలో రైడింగ్ చేసేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో క్యూ కడుతున్నారు. మరోవైపు చిన్నారులే కాకుండా పెద్దలు సైతం గుర్రపు స్వారీ చేసేందుకు ఆసక్తి చూపారు. పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు కావడంతో పెద్దలతో పాటు యువత సందడి చేశారు. బీచ్ ఫెస్టివల్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన అనేక రకాల ఫుడ్ స్టాళ్లు, ఫుడ్ కోర్టులు, ఫాస్ట్ ఫుడ్స్, బిర్యానీ స్టాళ్ల వద్ద రుచులను ఆస్వాదించారు.వినోదాలను అందించే జెయింట్ వీల్, ట్రైన్, విమానం, కొలంబస్, సముద్రంలో బోట్ రైడింగ్, అడ్వెంచర్ స్పోర్ట్స్, కలంకారి, ఆప్కో చేనేత వస్త్రాలు, కొండపల్లి, లేపాక్షి బొమ్మలు, ప్రపంచ ప్రసిద్ధి చెందిన బందరు లడ్డు, బందరు హల్వా, బాదం పాలు, కాకినాడ ఖాజా, విజయ డైరీ పాల ఉత్పత్తులు, రోల్డ్ గోల్డ్, డ్రై ఫ్రూట్స్, స్మోక్ బిస్కెట్స్, గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సహాయం తదితర స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఒకవిధంగా బీచ్ ప్రాంగణం మొత్తం వివిధ రకాల వంటకాల సువాసనలతో నిండిపోయి పర్యాటకులను నోరూరించాయి. బీచ్ లో అధిక సంఖ్యలో బిర్యానీ, ఐస్ క్రీమ్ లు స్టాళ్లు ఏర్పాటు చేశారు. రోల్డ్ గోల్డు నగలు, కలంకారి వస్త్రాలు కొనేందుకు స్టాళ్ల వద్ద అధిక సంఖ్యలో మహిళలు బారులుతీరారు.



# తనకల్లు మండలరైతు లకు వికసిస్ కృషి సంకల్పఅభియాన్ కార్యక్రమం



**తనకల్లు, ఆకాంక్ష :** తనకల్లు మండలం తనకల్లు గ్రామంలో మరియు మల్లిరెడ్డిపల్లి గ్రామములో వ్యవసాయ రంగంలో అధిక మోతాదులో ఉపయోగించే ఎరువులు పురుగు మందులకు స్వస్తి చెప్పి పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి మరియు ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ మాధవి, ఎస్ ఎమ్ ఎస్, రెడ్డిపల్లి, అనంతపురం,డాక్టర్ దురై మురుగన్ , ప్రధాన శాస్త్రవేత్త, నూనె విభాగము,హైదరాబాద్,తనకల్లు మండల రైతులకు వికసిస్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని 700 జిల్లాల్లో రెండు వేల కంటే ఎక్కువగా శాస్త్రీయ బృందాలు గ్రామాలతో పర్యటించి నూతన సాంకేతికత మరియు కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాలపై సమాచారం నూతన పద్ధతులు వంగడాల విషయాలు డ్రోన్ స్ప్రెయింగ్ తదితర అంశాలపై పాల్గొంటున్నారని తెలిపారు. పంటల సాగులో అనువైన విత్తనాలు రకాలు వాతావరణ పరిస్థితులలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సలహాలు సూచనలు పాటించడం, తక్కువ మందుల పిచికారి తదితర అంశాలు అధిక దిగుబడులపై ఆధారపడి ఉంటాయి అని అన్నారు. ప్రతి పంట సాగుకు ముందు పచ్చ రొట్టె ఎరువులు వేయడం ద్వారా భూసారం పెరుగుతుందని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల అభిప్రాయాలను వారు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వాటి నివారణ చర్యల గురించి చర్చించారు. అలాగే వివిధ రంగాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకాల గురించి వివరించారు. అలాగే విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని మే 29 నుంచి జూన్ 12 వరకు గ్రామ మండల జిల్లా స్థాయిలలో ప్రతిరోజు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ మాధవి, డాక్టర్ దురై మురుగన్, తనకల్లు మండల వ్యవసాయ అధికారి బి శ్రీహరి నాయక్, ఆత్మ సిబ్బంది, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# నవనందుల కోట మహానందిలో యోగాంధ్ర కార్యక్రమాలు




మహానంది/నంద్యాల జిల్లా, ఆకాంక్ష జూన్ 07: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకుంటూ యోగాను మన దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం మహానంది పుణ్యక్షేత్ర ప్రాంగణంలో 2000 మందిచే నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఊరు వాడా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకోవాలన్నారు. యోగాను మన దైనందన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవడానికి "యోగా ఫర్ వన్ ఎర్త్ - వన్ హెల్త్" అనే నినాదంతో యోగా మాసోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందని కలెక్టర్ తెలిపారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని అందులో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైల దివ్యక్షేత్రంలో, మహానంది, అహోబిలం, బెలుం గుహలు, పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకునేలా పకడ్బందీ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న మాస్టర్ ట్రైనర్స్ లచే జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున 8 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. శారీరికంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి మన జీవన విధానంలో యోగాను నిత్య కృత్యం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎంతో అనుభవజ్ఞులైన యోగ గురువులు ఉన్నారని అందులో మొదటి (కర్టెన్ రైజర్స్) రోజున నేచర్ క్యూర్, శ్రీశైలంలో పతాంజలి టీమ్, మహానంది క్షేత్రంలో రామచంద్ర మిషన్ కు చెందిన యోగ గురువుల ద్వారా సాధన చేయడం జరిగిందని కొత్తగా యోగ చేసే వారికి కూడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి కృషిచేసిన జాయింట్ కలెక్టర్, మహానంది దేవస్థానం సిబ్బంది, జిల్లా అధికారులకు యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని కలెక్టర్ అభినందించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజులపాటు యోగాంధ్ర క ా ం ్ య ్ క ్ వ ా ల ు నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా యోగానంద కార్యక్రమాలతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో మూడు కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహానంది ఆలయ ప్రాంగణంలో ఎంత పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు రామచంద్ర మిషన్ యోగా గురువు ఆషా, బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్థ చక్రాసనం, శలభాసనము, ఉష్ట్రాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమములో మహానంది దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, పలువురు జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, సేవకులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, సత్యసాయి ధ్యాన మండలి సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు, యాత్రికులు తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# డోన్ లో పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



డోన్/నంద్యాల జిల్లా, ఆకాంక్ష జూన్ 7 : నేడు డోన్ పట్టణంలో రూ. 25 లక్షలతో నిర్మించిన పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని స్థానిక శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి ఘన స్వాగతం పలికిన పోలీస్ ఉన్నతాధికారులు, స్థానిక కూటమి నేతలు. పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం, పోలీస్ శాఖకు కేటాయించిన డ్రోన్ ను పరిశీలించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా డ్రోన్ పనితీరును మంత్రికి ఆఫరేట్ చేసిన వివరించిన పోలీసులు. ఈ డ్రోన్ కోసం తన సొంత నిధులు రూ. 5.50 లక్షలు ఇచ్చిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, రాయలసీమ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, డోన్ ఆర్డీవో నరసింహులు, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీఐ సీఐ మోహన్ రెడ్డి, డోన్ అర్బన్ సీఐ ఇంతియాజ్ బాషా, డోన్ రూరల్ సీఐ సీఎం రాకేష్, బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్, బేతంచెర్ల టౌన్ సీఐ వెంకటేశ్వర్లు, బేతంచెర్ల రూరల్ సీఐ మంజునాథ్, ప్యాపిలి సీఐ వెంకటరామిరెడ్డి, డోన్ అర్బన్ ఎస్సైలు శరత్ కుమార్ రెడ్డి, నరేంద్ర కుమార్, డోన్ రూరల్ ఎస్సై మమత, ఆర్ %డ% బీ డీఈ ప్రసాద్ రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ గంగాధర్, ఆర్ %డ% బీ ఏఈ శ్రీహరి, .పంచాయతీ రాజ్ ఏఈ నారాయణ మరియు తదితరులు. అనంతరం స్థానిక ఆర్ అండ్ గెస్ట్ హౌస్ లో పోలీస్ ఉన్నత అధికారులతో కలిసి ప్రెస్ మీట్ లో పాల్గొన్న మంత్రి బీ సీ జనార్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "సిఎస్ఆర్ నిధులతో డోన్ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతన భవనాన్ని పోలీసు సిబ్బంది, అధికారులు ఏర్పాటు చేయడం ఆనందకరం. కంటికి రెప్పలా ప్రజలను అనునిత్యం కాపాడుతూ తమ యోగక్షేమాలు కూడా మర్చిపోయే డిపార్ట్మెంట్.. పోలీస్ శాఖ అని చెప్పడానికి గర్వంగా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీస్ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చం, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు, సభలు, సమావేశాలు, ట్రాఫిక్ వంటి సమస్యలను డ్రోన్ ల ద్వారా పరిష్కరిస్తున్నాం, చిన్న వీధులు, స్ట్రీట్ లలో నేరస్తులను పట్టుకోవడానికి కూడా డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడతాయి" అని అన్నారు. సి ఎస్ ఆర్ కింద చాలా మంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తున్న నేపథ్యంలో తాను కూడా తన సొంత నిధుల నుంచి రూ. 5.50 లక్షలతో డ్రోన్ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో కక్ష సాధింపులకు పోలీస్ శాఖను వాడుకుంటే నేడు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నామన్నారు. సామాన్యుడికి అన్యాయం జరగని ప్రజా పరిపాలన అందించాలని తరచుగా గౌరవ ముఖ్యమంత్రి చెబుతారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు తమ పర బేధాలు లేకుండా ఫ్యాక్షన్ నిజాన్ని నిర్మూలించారన్నారు.. గతంలో ఫ్యాక్షనిస్టులుగా ఉన్నవాళ్లు నేడు ప్రశాంత, విలాసవంతమైన జీవితం గడుపుతున్నారంటే దానికి కారణం నాడు చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలే కఠిన నిర్ణయాలే. చంద్రబాబు, పోలీసుల సహకారంతో సీమలో ఫ్యాక్షనిజం పూర్తిగా నిర్మూలించాం. మళ్లీ వైసిపి అధికారంలోకి వచ్చి గ్రామాల్లో ప్రజలను రెచ్చగొట్టి విధ్వంసం సృష్టించి సర్వనాశనం చేసింది, కూటమి ప్రభుత్వంలో గత ఏడాదికాలంగా ప్రజలు ప్రశాంతంగా బతికేలా పనిచేస్తున్న పోలీసులు పని చేస్తున్నారని చెప్పడానికి గర్వంగా ఉంది, అని అన్నారు.

# పెట్టుబడులకు ఏపీ అనుకూలం

అమరావతి, ఆకాంక్ష జూన్ 7: టెక్స్ టైల్స్ రంగంలో ప్రపంచ శ్రేణి దిగ్గజ కంపెనీ కిటెక్స్ గార్మెంట్స్ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ యాజమాన్యం భేటీ కానుందని వెల్లడించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న కిటెక్స్ గార్మెంట్స్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సవిత శనివారం సందర్శించారు. అక్కడ తయారవుతున్న దుస్తులను పరిశీలించి, ఉద్యోగులతోనూ మాట్లాడారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిటెక్ గార్మెంట్స్ ఛైర్మన్ సాబు జాకబ్ తో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తరవాత ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గంగా మారిందన్నారు. కేవలం పది నెలల కాలంలో రూ.9.70 లక్షల కోట్ల మేర పెట్టుబడులు ఏపీకి తరలొచ్చాయన్నారు. పీఎం నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలిస్తోందన్నారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్, నీటి సౌకర్యం సహా అన్ని మౌలిక వసతులు కల్పనకు తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యంగా ఏపీలో టెక్స్ టైల్ రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కేరళలలో పెట్టుబడుదారులతో సమావేశవ వుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా కిటెక్స్ యాజమాన్యంతో భేటీ అయినట్లు మంత్రి సవిత వెల్లడించారు. సత్యసాయి జిల్లాలో కిటెక్స్ గార్మెంట్స్ ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు సమీపంలో బెంగుళూరు విమానాశ్రయంతో పాటు కృష్ణపట్నం పోర్టు, రైల్వే కనెక్టవిటీ కూడా ఉందని, దీనివల్ల ఉత్పత్తుల ఎగుమతులు ఎంతో అవకాశముందన్నారు. కర్నూల్ లో పత్తి ఎక్కువగా ఉత్పత్తవుతోందని, కిటెక్స్ గార్మెంట్స్ కావాల్సిన రా మెటీరియల్ అక్కడి నుంచే సరఫరా చేయొచ్చునని మంత్రి సవిత వెల్లడించారు.

## కిటెక్స్ నిర్వహణ భేష్

కిటెక్స్ గార్మెంట్ నిర్వహణపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. లాభార్జనతో కాకుండా నైతిక విలువలతో వ్యాపార నిర్వహణ చేస్తోందన్నారు. 15 వేల మంది ఉద్యోగులను కుటుంబ సభ్యుల్లా గౌరవిస్తుండడంపై కిటెక్స్ యాజమాన్యాన్ని కొనియడారు. టెక్స్ టైల్స్ రంగంలో కేరళలో అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న సంస్థగా నిలిచిందన్నారు. దుస్తుల తయారీలో ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థగా కిటెక్స్ గుర్తింపు పొందిందన్నారు. ఇటీవలే తెలంగాణాలో కిటెక్స్ రూ.3,600 కోట్లు పెట్టుబడులు పెట్టిందని మంత్రి సవిత వెల్లడించారు.

## ఏపీలో కిటెక్స్ పెట్టుబడులపై హర్షం

ఏపీలోనూ కిటెక్స్ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేస్తూ, సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో సీఎం చంద్రబాబుతో భేటీకి ఏర్పాటు చేస్తామన్నారు. సీఎంతో భేటీలో తమ పెట్టుబడి ప్రణాళికలను కిటెక్స్ యాజమాన్యం వివరించనుందన్నారు. ప్రపంచ శ్రేణి సంస్థ కిటెక్స్ గార్మెంట్స్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టంచేశారు. అంతకుముందు మంత్రి సవిత కిటెక్స్ గార్మెంట్స్ ప్రధాన కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆమెతో పాటు ఆ సంస్థ ఎండీ సాబు జాకబ్, ఇతర సిబ్బంది ఉన్నారు.



# ఎస్టీటీ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలి



పులివెందుల జూన్ 7ఆకాంక్ష : ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సిలింగ్ వద్దు మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు స్థానిక పులివెందుల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద శనివారం అధికారులు నిర్వహించతలసిన వెబ్ కౌన్సిలింగ్ హెల్ప్ లైన్ సెంటర్ దగ్గర ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పులివెందుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వెబ్ కౌన్సిలింగ్ లో ఉపాధ్యాయులు ఎక్కువ అప్షన్లు నమోదు చేసుకోవాల్సి వస్తుంది. ఇందులో నష్టపోయేటువంటి అవకాశం ఉంది. కావున కచ్చితంగా ముందుగా ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలకు మాట ఇచ్చిన విధంగా మాన్యువల్ కౌన్సిలింగ్ చేపట్టాలి అని విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందుకు ప్రభుత్వం స్పందించకపోతే రేపు ఉదయం డీఈఓ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంఉంటుంది పులివెందుల రీజియన్ నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయ మిత్రులు పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పులివెందుల డివిజన్ లోని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# అలరించిన నృత్య ప్రదర్శనలు



పులివెందుల జూన్ 7 ఆకాంక్ష పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో శనివారం ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని పరిపాలనాధికారి విశ్వనాథరెడ్డి పర్యవేక్షణలో స్థానిక చెన్నూరు దమ్ బిర్యాని సహకారంతో శ్రీ రాజా కళానిలయం డాన్స్ అకాడమీ చిన్నారులు నాట్య ప్రదర్శనలు చేశారు. సందర్భంగా మహాగణపతి మనసా సరామి, గాజులు తెచ్చియారో మామయ్య గాజులు తెచ్చియారో, నమో నమః నమశ్శివాయ, కళ్ళతోడు కాలేజీ పాప చూడు, జై బాలయ్య జై జై బాలయ్య, వన్నెలాడి టిక్కులాడితిప్పుకోకే, జామ చెట్టు కాస్తాయి జామకాయలు వంటి పాటలకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను రంజింప చేశాయి.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



పులివెందుల జూన్ 7 ఆకాంక్ష : పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం వేంపల్లెలోని మదీనా పురం, బిస్మిల్లా మసీదు, ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనలకు ముందు బక్రీద్ పండుగ విశిష్టతను మత గురువులు ముస్లిం సోదరులకు తెలియజేశారు. దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అర్థం పడుతుందని మత గురువులు వ్యాఖ్యానించారు. అలాగే సమాజం కోసం త్యాగం చేయాలనే సందేశం బక్రీద్ పండుగ ఇస్తుందని చెప్పారు. ఆయా గ్రామాల్లో ఉన్న ఈద్గాల వద్దకు ముస్లిం సోదరులు ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింలు ప్రార్థనలు చేసే సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిఐ నర్సింహులు, ఎస్ఐ రంగారావు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండగ అందరి ఇళ్లలో సంతోషాలు నింపాలని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డిలు కోరారు.

# బంగారం ధరల దోబూచులాట



న్యూఢిల్లీ,జూన్7 ఆకాంక్ష బంగారం ధరలు అటుఇటుగా లక్ష దగ్గర దోబూచులాడుతున్నాయి. కొనుగోళ్లు భారీగా పడిపోయాయని అంచనాలు ఉన్నా ధరల్లో మాత్రం తగ్గుదల కనరావడం లేదు. బంగారం భారత దేశ సంస్కృతిలో ఓ భాగం. మిగిలిన దేశాలతో పోల్చుకుంటే భారత్‌లోనే బంగారం వాడకం అధికంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఆడవాళ్లు బంగారం వైపు ఎక్కువ మొగ్గుచూపుతూ ఉంటారు. అన్ని శుభకార్యాల్లో బంగారానికి పెద్దపీట వేస్తారు. ఏ పని చేసినా బంగారంతో ముడిపడి ఉంటుంది. అలాంటి బంగారం ధరలు గత కొన్ని రోజులనుంచి చుక్కలు చూపిస్తున్నాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర మళ్లీ లక్ష దగ్గరకు చేరింది. బంగారం కొనాలనుకునే వారికి షాక్ ఇచ్చింది. అయితే, గత కొన్ని రోజుల నుంచి వరుసగా పెరుగుతూ పోతున్న బంగారం ధరలు శనివారం స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,300 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,600 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,700 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,590 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,290 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,690 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ?మే నెల చివరి వారం వరకు వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత తగ్గుతూ వచ్చాయి. కానీ, జూన్ ప్రారంభం నుంచి వెండి ధరలు పెరుగుతున్నాయి తప్ప తగ్గటం లేదు. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 10,700 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,07,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు పెరిగింది. 100 గ్రాముల వెండి ధర నేడు 10,710 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,07,100 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## సోనియాకు అస్వస్థత: సిమ్లా ఆస్పత్రిలో చేరిక



**సిమ్లా,జూన్7 ఆకాంక్ష** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం నాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో సోనియాగాంధీ చేరిన విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు- చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్ఐ పరీక్షలు జరిపినట్టు- తెలుస్తోంది. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లా నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

### తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం



**రాయ్‌పూర్,జూన్7 ఆకాంక్ష** ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్రనేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ ల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీ-ఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.

## తెలంగాణ కేబినేట్లోఓ విజయశాంతికి చోటు?

### హైదరాబాద్‌లో జోరుగా ప్రచారం
### ప్రచారంలో రాజగోపాల్ రెడ్డి, వివేక్‌ల పేర్లు



**హైదరాబాద్,జూన్7 ఆకాంక్ష** రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరెవరికి చోటు దక్కుతుందనే విషయంలో అప్పుడూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి చోటు దక్కే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణ జరుగనున్నదనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఎమ్మెల్సీ విజయశాంతికి మంత్రి పదవి ఖాయం అనేది సర్వత్రా చర్చ మొదలైంది. అలాగే వివేక వెంకట్ స్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్‌లకు కూడా చోటు దక్కవచ్చని ప్రచారం సాగుతోంది. గతంలో గ్రేటర్ నుంచి రాష్ట్రమంత్రి వర్గంలో ప్రాతినిథ్యం ఉండేది. ప్రస్తుతం లేదు. అయితే, ఎన్నికల్లో గ్రేటర్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులెవరూ విజయం చేజిక్కించుకోలేదు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి రాష్ట్ర క్యాబినేట్ దక్కలేదు. నామినేటెడ్ కేటగిరిలోనూ పలువురు ఎమ్మెల్సీలుగా నియమితులయ్యారు. అందులో విజయశాంతి ఒకరు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక.. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ప్రస్తుతం గ్రేటర్‌కు మంత్రి పదవి రావడం ఖాయమనేది, అందులో విజయశాంతి పేరు అధికంగా వినిపిస్తున్నది. ఎన్నికల్లో పార్టీ తరపున ప్రచారం చేశారు. అధికారం వచ్చాక ఏమీ అడగలేదనీ, ఎమ్మెల్సీ పదవిని పిలిచి ఇచ్చారనేది టాక్ ఉన్నది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గం 11 మందితో ఉండగా అందులో ఇద్దరు మహిళలు కొండా సురేఖ, సీతక్కలకు మాత్రమే మంత్రి పదవి లభించింది. ఉన్న వారిలోనూ 1:3 గా చూసినా మరో మహిళకు మంత్రివర్గంలో చోటుకల్పించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనూ విజయశాంతికి మంత్రి పదవి లభించే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు సినీరంగానికి చెందిన ఆమెకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల చలనచిత్ర పరిశ్రమ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే దిశగా ప్రయత్నం చేసినట్టుగా ఉంటుందనేది రాజకీయ వర్గాల్లోని అభిప్రాయం. ఇకపోతే వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల పేర్లుకూడా వినిపిస్తున్నాయి. రాహుల్ వీరిద్దరికీ హామీ ఇచ్చారని ప్రచారం. అయితే ఎవరెవరు అదృష్టవంతులో ఆదివారం ఉదయానికి తేలనుంది.

# రాయచోటిలో టిడిపికి బిగ్ షాక్

- సైకిల్ దిగిన సుగవాసి
- అభిమానుల సూచనల మేరకే పార్టీని వీడుతున్నట్లు ప్రకటన
- చంద్రబాబుకు రాజీనామా పత్రాన్ని పంపినట్లు వెల్లడి



**పులివెందుల జూన్ 7 ఆకాంక్ష** అన్నమయ్య జిల్లా రాయచోటిలో తెలుగుదేశం పార్టీకి బిగ్ షాక్ తగిలింది, పార్టీ సీనియర్ నేత సుగవాసి బాలసుబ్రమణ్యం సైకిల్ దిగారు. అభిమానుల, కార్యకర్తల సూచనల మేరకే రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఆ మేరకు రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేసినట్లు ఆయన వెల్లడించారు. 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలకొండ్రాయుడు కుటుంబానికి జరుగుతున్న అవమానాలపై చంద్రబాబు దృష్టి సారించలేదని టిడిపి వర్గీయులు చెబుతున్నారు. రాయచోటి పర్యటనలో సైతం ప్రాధాన్యత ఇవ్వలేదని తెలుస్తోంది. తరచుగా అవమానాలు జరుగుతున్నా పార్టీలో కొనసాగుతూ వచ్చిన పాలకొండ్రాయుడు కుటుంబం కట్టె కాలే వరకూ పార్టీలోనే కొనసాగుతానని బాలసుబ్రమణ్యం తండ్రి పాలకొండ్రాయుడు శపథం చేశారు. ఆరోగ్యం సహకరించకపోయిన గడచిన ఎన్నికల్లో రాంప్రసాద్ రెడ్డి గెలుపు కోసం వీల్ చైర్ లో వెళ్లి ప్రచారం చేశారు. సుబ్రమణ్యం కు రాజంపేట టీడీపీ ఎంపీ టికెట్ అంటూ ప్రచారం జరిగింది. కానీ ఎంపీ టికెట్ ఇవ్వకుండా పొరుగు నియోజకవర్గంలో చంద్రబాబు టికెట్ ఇచ్చారు. స్వస్థలం రాయచోటి కాకుండా రాజంపేటకు టికెట్ ఇచ్చినా చంద్రబాబు ఆదేశాల మేరకు సుబ్రమణ్యం పోటీ చేశారు. స్వపక్ష పార్టీ నేతల వెన్నుపోటుతో సుబ్రహ్మణ్యం ఓటమిపాలైనట్లు ప్రచారం నడిచింది. ఇక ఇంచార్జి వ్యవహారంలోనూ మొండి చెయ్యి చూపారని ఆ పార్టీ శ్రేణుల్లో ప్రచారం సాగుతోంది ప్రాధాన్యత ఇవ్వని పార్టీలో కొనసాగడం ఎందుకని గత కొంతకాలంగా అభిమానులు రాజకీయంగా బిడ్డలను ఒక స్థాయిలో చూడాలని పాలకొండ్రాయుడు ఆశించారు. పార్టీలో బిడ్డలకు జరుగుతున్న అవమానాలను చూసి తట్టుకోలేక పోయిన పాలకొండ రాయుడు ఆరోగ్యం మానసిక వేదనతో క్షీణించింది. అనంతరం చికిత్స పొందుతూ పాలకొండ రాయుడు మృతి చెందాడు. పాలకొండ్రాయుడు మృతి చెందినా చంద్రబాబు పరామర్శించలేదు. చంద్రబాబుతో సమకాలీన రాజకీయాలు చేసినా పరామర్శకు రాకపోవడంపై అభిమానుల్లో అసంతృప్తి నెలకొంది. ఇన్ని అవమానాలు జరుగుతున్నా పార్టీలో కొనసాగడం ఏమిటని సుగవాసి కుటుంబాన్ని అభిమానులు ప్రశ్నించారు. పార్టీ వీడాలని ఒత్తిడి తీసుకురావడంతో ప్రజలు అభిమానులతో సమాలోచన చేసిన తరువాత సుబ్రహ్మణ్యం ఒక నిర్ణయానికి వచ్చారు. రాయచోటిలో బలమైన వర్గం ఉన్న సుగవాసి కుటుంబాన్ని దూరం పెట్టడాన్ని సుగవాసి అభిమానులు జీర్ణించుకోలేకపోయారు. పార్టీ అధికారంలో ఉన్నా మంత్రి మండిపల్లి వర్గీయులు ఇబ్బంది పెడుతూ వచ్చారు. ఆ మేరకు సుబ్రహ్మణ్యం ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల సూచనలు సలహా మేరకు తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే తన రాజీనామా పత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపినట్లు ఆయన వెల్లడించారు. మరి సుబ్రహ్మణ్యం రాజీనామా పత్రాలను అధిష్టానం ఆమోదిస్తుందా లేదా అన్న అంశం పై స్పష్టత రావాల్సి ఉంది.

# కేసుల్లో అరెస్ట్ తప్పదనే జగన్ నాటకాలు

### రాష్ట్ర ప్రజలకు జగన్, “సాక్షి” భారతి క్షమాపణలు చెప్పాలి



**తిరుపతి, జూన్ 7 ఆకాంక్ష** ఇప్పటికే పీకల్లోతు అక్రమ ఆస్తుల కేసులు, ప్రజాధనం దుర్వినియోగం కేసుల్లో కూరుకుపోయిన జగన్మోహన్ రెడ్డి తన అరెస్ట్ తప్పదని గ్రహించే రోజుకొక నాటకం ఆడి ప్రజల్లో చులకన అవుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ విమర్శించారు. ప్రజా రాజధాని అమరావతికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన మహిళా రైతులను సాక్షి ఛానెల్ డిబేట్ లో చులకన చేసి, పరుష మాటలతో పైసాచిక ఆనందం పొందిన జగన్ రెడ్డి, సాక్షి మీడియా యాజమాన్యంగా భారతి వెంటనే రాష్ట్ర ప్రజలకు, మహిళా రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మీడియా ఉందికదా అని ఇస్తానుసారం మాట్లాడి, మహిళల శీల హననం చేయించినందుకు తగిన శాస్తి అనుభవించి తీరాలని పేర్కొన్నారు. అమరావతిలో అధికంగా ఉన్న బీసీ, ఎస్సీలను అవమానించి నందుకు, ప్రముఖ బౌద్ధ క్షేత్రంపై దాడి చేయించి నందుకు,కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్ళించేందుకే దిగజారుడు రాజకీయాలు చేస్తున్న జగన్ త్వరలో శ్రీకృష్ణ జన్మస్థలం చేరడం తప్పదని హెచ్చరించారు. ఆచార్య నాగార్జునుడు ప్రపంచస్థాయి విశ్వ విద్యాలయం నిర్వహించిన ప్రాంతం అమరావతి-ప్రముఖ బౌద్ధ క్షేత్రం అమరావతి-శాతవాహనుల రాజధాని అమరావతి అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉన్న ప్రాంతం అమరావతి గురించి దుగ్ధతతో డిబేట్ చాటున ఆరాచకం చేయడం సాహించేది కాదన్నారు. ఇంతటి పవిత్రమైన, ప్రముఖమైన అమరావతి పై సాక్షి చానల్లో జగన్ డైరక్షన్ లేకుండా నీచాతినీచమైన దుష్ప్రచారం దాడి చేయడం జరగదని..... దీనికి తక్షణమే జగన్ రెడ్డి, ఆయన భార్య భారతి క్షమాపణలు చెప్పాలన్నారు. స్త్రీలన్నా, ఆడ బిడ్డలన్నా జగన్ కు విలువ లేకపోవచ్చు గానీ.... ఇలా ఆనందం పొందితే రాష్ట్ర మహిళలు వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సాక్షి డిబేట్ లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు, కిరాయి బ్యాచ్ మహిళలను కించపరుస్తూ అత్యంత నీచపు వ్యాఖ్యలు చేశారు.. ఇది రాష్ట్ర మహిళల వ్యక్తిత్వం మీద దాడి అని వెంకిటీల వ్యాఖ్యానించారు. జగన్ మోహన్ రెడ్డి కుంభకోణాలపై ప్రజాదృష్టి మళ్లించడానికే అమరావతిపై ఈ దుర్మార్గపు , నీచపు దాడి చేయించారని సురేంద్ర కుమార్ మండిపడ్డారు- ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రం మొత్తం ఏకమై సైకోలను, క్రిమినల్ మైండ్ వారిని, వ్యవస్థలను నాశనం చేసేవారిని తరిమి తరిమి కొట్టాలని టీడీపీ శ్రేణులు పిలుపునిచ్చాయి.

# 22ఏ నుంచి కూటమి ప్రభుత్వం విముక్తి కల్పిస్తుంది

**తిరుపతి, జూన్ 7 ఆకాంక్ష** రాజకీయ కక్షసాధింపులో భాగంగా నగరంలోని పలు ప్రాంతాలను 22ఏ కింద వైసిపి నాయకులు చేర్చారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. గత ప్రభుత్వంలో 22ఏ కింద చేర్చిన ప్రాంతాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వీలైనంత త్వరగా విముక్తి కల్పిస్తుందని ఆయన చెప్పారు. శనివారం ఉదయం గంగమ్మగుడి ప్రాంతంలో తాతానగర్ వాసుల కృతజ్ఞతా సమావేశం జరిగింది. సర్వేనంబర్ 4048లో 2 ఎకరాల 49 సెంట్ల భూమిలో గంగమ్మగుడికి చెందిన భూమి కొంత ఉందని గతంలో 22ఏ కింద తాతానగర్ ప్రాంతాన్ని చేర్చారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన వెంటనే సర్వేనంబర్ 4048 ను సబ్ డివిజన్ చేసి గంగమ్మ గుడికి 70 సెంట్లు మిగతా భూమిని తాతానగర్ వాసులకు కేటాయించి 22ఏ నుంచి విముక్తి కల్పించింది. దీంతో తాతానగర్ వాసులకు ప్రొసీడింగ్స్ కాపీలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందచేశారు. ఈ ప్రొసీడింగ్స్ త్వరగా రావడంలో పులుగోరు మురళీ, భరణి యాదవ్ ల కృషి అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. రాజకీయ లబ్ధి కోసం మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నగరంలోని పలు ప్రాంతాలను 22ఏ కింద చేర్చారని, ఆ ప్రాంతాలన్నిటిని 22ఏ నుంచి విముక్తి కల్పిస్తామని ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలిపారు. వైసిపి కుట్రలను ప్రజలు లెక్క చేయకుండా నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిన ప్రజల సమస్యలు పరిష్కరించి వారి రుణం తీర్చుకుంటానని ఆయన చెప్పారు. 22ఏ కింద చేర్చిన ప్రాంతాల ప్రజలు ఎన్డీఏ కూటమి నాయకుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. నివాస ప్రాంతాలను 22ఏ కింద చేర్చడమే కాకుండా రోడ్లు బ్లాక్ చేసి ప్రజలను



భయభ్రాంతులకు గురి చేశారని ఆయన చెప్పారు. పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, మంత్రి నారా లోకేష్ లకు అండగా ప్రజలు నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, సూరా సుధాకర్ రెడ్డి, దొడ్డారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హేమంత్ కుమార్ యాదవ్, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, మహేష్ యాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, నరసింహులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్‌ను తీర్చిదిద్దు కోవాలి !

**తిరుమల,జూన్7 ఆకాంక్ష** భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలామందికి ఉండదు. అలా చేస్తేనే విజయం సాధిస్తాం. ఏదైనా ప్రణాళిక, పద్ధతి అవసరం. భగవంతుడి మీద భారం వేసి మిన్నకుంటే కుదరదు. ఎందుకంటే మనం వర్తమానానికి మనమంతా బందీలం అని గుర్తించాలి. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించేదానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడం నేర్చుకోవాలి. మున్ముందు అంతా మంచే జరుగుతందని ఊహించాలి. అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి. సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం- మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!

# ధ్వజారోహణంతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**తిరుపతి, జూన్ 7 ఆకాంక్ష** టీటీడీకి అనుబంధంగా తిరుపతికి 20కి.మీల దూరంలోని అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 7.30 నుండి 8.00 గంటల మధ్య మిథున లగ్నంలో వైఖానసన ఆగమోక్తంగా ధ్వజారోహణ ఘట్టం జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 5.30 నుండి 6.00 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద విశేషపూజా కార్యక్రమాలు జరిగాయి. అంతకుముందు భేరితాడనం,



భేరిపూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడ వీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహించారు. మిథున లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి నూతన వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. ఎన్ని దానాలు చేసినా ధ్వజారోహణ కార్యంలో గరుడారోహణం వీక్షించిన భక్తులు పునీతులు అవుతారని పురాణాలు చెబుతున్నాయి. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుంది.

**టీటీడీ పటిష్ట ఏర్పాట్లు:**

బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున టీటీడీ పటిష్ట ఏర్పాట్లు చేపట్టింది. బ్రహ్మోత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు భక్తులకు అన్నదానం, ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు, పుష్పాలంకరణలు, క్షేత్ర మహిమను తెలిపేలా ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటుచేశారు. ఎస్వీ మ్యూజిక్ కళాశాల, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్వామివారి ఆలయ ప్రాంగణంలో ధార్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని టీటీడీ కోరుతోంది. ఉదయం 9.30 నుండి 11.00 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం చేపట్టారు. సాయంత్రం 5.30 నుండి రాత్రి 6.30 గంటల వరకు ఊంజల్‌సేవ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవ రాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టింపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఏవీఎస్వో సతీష్ కుమార్ ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మరో కాళేశ్వరం కానున్న పోలవరం:బనకచర్ల ప్రాజెక్ట్

**పులివెందుల జూన్ 7 ఆకాంక్ష** పోలవరం బనకచర్ల ప్రాజెక్టు మరో కాళేశ్వరం కానుందని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుందన్నారు. శ్రీశైలం ప్లంజ్ పూల్ మరమ్మత్తులకు రు 300 కోట్లు విడుదల చేయని కారణంగా శ్రీశైలం డ్యాం ప్రమాదపు అంచుల్లో వుంది అన్నారు. రెండు సంవత్సరాలలో రూ. 15,000 కోట్లు ఖర్చు పెడితే పెండింగ్ లో ఉన్న వెలిగొండ, తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, అన్నమయ్య, ఫించా, ఝరికోన లాంటి ప్రాజెక్టులన్నీ పూర్తయి రాష్ట్రం సస్య శ్యామల మవుతుందన్నారు. నిధులు లేని కారణంగా వీటిలో కొన్ని ఎక్కడ చేసిన గొంగళి అక్కడే అన్న చందంగా,మరికొన్ని నత్తకు నడక నేర్పుతూ వున్నాయని ఈ నేపథ్యంలో రూ.81900 కోట్లతో పోలవరం - బనక చర్ల ప్రాజెక్టు కోసం టెండర్లు పిలవాలని చంద్ర బాబు ప్రభుత్వం తహ తహ లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందులో 10 లిఫ్టులు వుంటాయి.3 టన్నెల్లు వుంటాయి.టన్నెల్ పొడవు 38.01 కిలోమీటర్లు.4000 మెగా వాట్ల విద్యుత్ అవసరం.47,900 ఎకరాల భూమి సేకరించాలని.ఇందులో 17000 ఎకరాలు అటవీ భూమి. 3 దశల్లో చేపడుతారట. మొదటి దశలో పోలవరం నుండిప్రకాశం బ్యారేజి వరకు,రెండవ దశలో ప్రకాశం బ్యారేజి నుండి బొల్లా పల్లి రిజర్వాయర్ వరకు,మూడవ దశలో బొల్లా పల్లి రిజర్వాయర్ నుంచి బనక చర్ల వరకు అట. ఖర్చుకు సంబంధించి 50 శాతం అనగా రు 40950 కోట్లు ప్రపంచ బ్యాంకు,తదితర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి అప్పు. 20 శాతం అనగా రు 16380 కోట్లు కాంట్రాక్టర్ ముందు భరించి తర్వాత రైతుల నుండి రాబట్టు కోవాలట.20 శాతం కేంద్రం,10 శాతం రాష్ట్రం భరిస్తాయట అన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు పర్యావరణ ,అటవీ,వన్య ప్రాణి సంరక్షణ శాఖ,కేంద్ర జల సంఘం,కృష్ణా నదీ యాజమాన్య బోర్డు,గోదావరి నది యాజమాన్య బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేవన్నారు. అయినప్పటికీ టెండర్లు పిలవాలని చంద్ర బాబు ప్రభుత్వం నిర్ణయించడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ తొందరంతా కమీషన్ల కక్కుర్తి కోసమేనని ఆరోపించారు. పోలవరం - బనక చర్ల మరో కాళేశ్వరం అవుతుంది.ఇది విఫల ప్రయోగమే అన్నారు. ఇప్పటికే రాష్ట్రం అప్పుల కుప్ప అయిందని.ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం శాశ్వతంగా అప్పుల ఊబిలో కూరుకుపోవడం తథ్యం అన్నారు.



ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంటే ముందు పెండింగ్ లో ఉన్న వెలిగొండ,గాలేరు నగరి, హంద్రీ నీవా, తెలుగుగంగ, అన్నమయ్య తదితర ప్రాజె క్టులకు నిధులు కేటాయించి పూర్తి చేసి తర్వాత పోలవరం - బనక చర్ల లాంటి ప్రయోగాలు చేయాలని తులసి రెడ్డి టిడిపి కూటమి ప్రభుత్వానికి సూచించారు.

# ఎన్‌డిఎ పక్షాలు మోడీ భజన మానాలి !

**ఆకాంక్ష :** ఎన్‌డిఎ పక్షంలో ఉన్న ఆయా పార్టీల నేతలు అధికారం కోసం కాకుండా దేశ హితం కోసం పనిచేయాలి. సమస్యలను దేవం ముందు ఉంచాలి. వాటి పరిష్కారానికి ఒత్తిడి తేవాలి. ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి రంగాలు క్షీణించాయి. గత పదేళ్ల మోడీ అధికారం వేరు. ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. అది కూడా ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతోంది. ఈ క్రమంలో చంద్రబాబు, నితీశ్ కుమార్లాంటి వారు సమర్థత కనబర్చాలి. జలవనరులు మొదలుకుని అనేక సమస్యలపై చర్చించాలి. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని ఎన్‌డిఎ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది.ఏడాది కాలం గడిచింది. ఎన్‌డిఎ పక్షాలప్రభావం ఏమాత్రం లేదన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సొంత రాష్ట్రాల ప్రయోజనాలు కాకుండా దేశం కోసం ఆలోచన చేయాల్సిన బాధ్యత ఎన్‌డి పక్షాలపై ఉంది. కేవలం మోడీని పొగడ్తలతో ముంచెత్తకుండా ముందుకు సాగాలి. మోడీ పదేళ్ల కాలం పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇందులో ఏడాది గడిచింది. ఇక మిఇలింది నాలుగేళ్ల కాలమే. ఇప్పుడే ఎన్‌డిఎ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ధి పెట్టి పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా ఎన్‌డిఎ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసు కోవాలి. వాటిని ఎన్‌డిఎ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థతులను తీసుకుని రావాలి. ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడం ఎలా అన్న తరహాలో పథకాలతో పోటిపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి. దేశీయంగా విమానయాన రంగం పూర్తిగా దెబ్బతింది. అనేక నగరాలకు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను గుర్తించాలి. ప్రజలకు అందుబాటు ధరల్లో విమాన సౌకర్యం కలిగించేలా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రణాళికలు సిద్దం చేయాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్ళగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్దతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి. కార్పోరేట్ దోపిడీని అడ్డుకోవాలి. వైద్యరంగంలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకుని రావాలి. ప్రభుత్వ ఆస్పత్రులు కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా పటిష్టం చేయాలి. ఇందుకు ఎంతైనా ఖర్చు చేయాలి. అలాగే ధరలను అదుపు చేసేందుకు కసతరత్తు చేయాలి. నిరుద్యోగ సమస్యను ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు సాగాలి. అదేపనిగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి. విశాఖస్టీల్ కావచ్చు..ఎల్ఐసి లాంటి సంస్థలను బలోపేతం చేస్తే కొంతయినా నిరుద్యోగ సమస్య తీరుతుందని గుర్తించాలి. కొత్తగా సంస్థలను తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవంతేగాకుండా సమస్యలు ఏవైనా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలి. గత పదేళ్లలో ఏ అంశంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. విపక్షాలను పురుగులకన్నా హీనంగా చూశారు. మాట్లాడితే సభనుంచి బయటకు పంపారు. ఈ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నుంచి బయటపడాలి. బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని ..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించేలా చేయాలి. బిజెపి అంటే ఇక్కడ మోడీ అని మాత్రమే గుర్తించాలి. మంచి చేసి ప్రజల మనసులు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన స్థిరపడాలి. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో ప్రధానం కావాలి. ఎన్‌డిఎ నేతల ఎజెండాలో ఇవి చేరాలి. వీటికోసం చంద్రబాబు,నితీశ్ తదితరులు పట్టుబట్టాలి. కేవలం బిజెపిని 240 సీట్లకే పరిమితం చేయడం ద్వారా ఎన్‌డిఎ నేతలకు పగ్గాలు అప్పగించారు. ఇప్పటికయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించాలి. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మొదలు పెట్టాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. ఇకపోతే దేశంలో రాజకీయాల తీరు మారాలి. ఇంతకాలం దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు దేశం కోసం దూకుడు ప్రదర్శించాలి. ఉమ్మడి పౌరస్మృతి రావాల్సిందే. విపక్షాలను తిట్టిపోస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే రాజకీయాలను మానుకోవాలి.



# నగరంలో కొత్తగా 65వేల ఆటోలకు అనుమతి



**హైదరాబాద్,జూన్7ఆకాంక్ష** హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా కారణంగా వాహనాల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దీంతో వాయు కాలుష్యం నుంచి నగరాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పెట్రోల్, డీజిల్ లేని 65 వేల కొత్త త్రీ వీలర్ ఆటో రిక్షాలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలో కొంతకాలంగా కొత్త ఆటో రిక్షాలకు పరిమితి ఉంది. అయితే కొత్త ఆటో రిక్షాలకు పరిమిట్లు ఇవ్వడానికి లేదు. దీంతో ఆ పరిమితిని సడలిస్తూ జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ లోపల పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 263 విడుదల చేసింది. నగరంలో జనాభా అపారమైన పెరుగుదల కారణంగా ఆటో రిక్షా పర్మిట్లకు డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వాహనాలకు సంబంధించిన ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేసి వాటి ఇంజిన్ను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ లాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఉన్న డీజిల్, పెట్రోల్ ఆటో రిక్షాల ట్రాన్స్‌ఫర్, డీజిల్, పెట్రోల్తో నడిచే కొత్త ఆటో రిక్షాలకు ఓఆర్ఆర్ పరిధిలో అనుమతించబడవు అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. డిమాండ్ కు తగ్గట్లుగా ప్రజా రవాణాను మెరుగు పరుస్తూనే నగర కాలుష్యాన్ని తగ్గించవచ్చు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రభుత్వ ఆదేశాలతో 65 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఓఆర్ఆర్ లోపల కొత్త ఆటోలకు పరిమిత సంఖ్యలో అనుమతిస్తూ రవాణాశాఖ ఆదేశాలు జారీ చేసిందని, ఈ మేరకు ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటోలకు అనుమతిస్తూ జీవో 263 విడుదల చేసినట్లు-గా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్, 10 వేల ఎల్పీజీ ఆటోలకు అనుమతిస్తున్నామని వివరించారు. 10 వేల సీఎన్జీ ఆటోలకు అనుమతిస్తున్నామని వెల్లడించారు. 25 వేల డీజిల్, పెట్రోల్ ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేయడానికి అనుమతిస్తు ఇస్తున్నట్లు- తెలిపారు. 25 వేల ఆటోలను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీలుగా మార్చడానికి అనుమతిచ్చామన్నారు.

# మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నకారు



**హైదరాబాద్,జూన్7 ఆకాంక్ష** మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదులాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..సైనిక్‌పురికి చెందిన వర్షిత్, కుంట్లూరుకు చెందిన భార్గవ్ యాదవ్, ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ప్రవీణ్, వైజాగ్‌కు చెందిన దినేష్ మిత్రులు. వీరు ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనులు చేస్తున్నారు. శుక్రవారం ఎదులాబాద్ సమీపంలోని విహారి ఫామ్‌హౌస్‌లో విందు ఏర్పాటుచేసుకొని మరింత ఆహార పదార్థాల కోసం అర్ధరాత్రి సమయంలో నలుగురు ప్రయాణిస్తున్న కారు ఎదులాబాద్ నుండి మాదారం క్రాస్ వద్ద విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో వర్షిత్, భార్గవ్ యాదవ్ అక్కడికక్కడే మృతి చెందగా కారు నడుపుతున్న ప్రవీణ్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నామోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు- సిఐ పరుశురాం తెలిపారు.

# రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం ఆదాయం కోసం సర్కార్ ఆమోదం



**హైదరాబాద్,జూన్7 ఆకాంక్ష** రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు-, స్థలాలు విక్రయంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లు బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈనెల 20వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు- చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయి, పాక్షికంగా పూర్తయిన అపార్ట్ మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు-, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు-, ఫ్లాట్లు- కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం విజ్ఞప్తి చేశారు.

## మాకూ కేబినేట్‌లో చోటివ్వండి సిఎంను కోరిన మాదిగ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్,జూన్7 ఆకాంక్ష** మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశంకల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని కోరారు. వీరు ఇంతకు ముందే దిల్లీలో ఏఐసీసీ నేతలను కూడా కలిసి మంత్రివర్గంలో ఎస్సీ మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని విన్నవించారు. అనంతరం ఆ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు తిరిగివచ్చి సీఎం రేవంత్‌రెడ్డిని కూడా కలిసి ఇదే అంశంపై విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు.

## మేనిఫెస్టో హామీలకు మంగళం

### వైసిపి కన్నా తగ్గించిన పెన్షన్లు
### మాజీమంత్రి సిదిరి అప్పలరాజు విమర్శలు




**అమరావతి,జూన్7 ఆకాంక్ష** వైసీపీ ఇచ్చిన పెన్షన్ల కంటే కూటమి ప్రభుత్వం తక్కువ ఇస్తోందని.. ఈ ఘనత చంద్రబాబుదే అని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారంటూ దుయ్యబట్టారు. 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇస్తా అన్న చంద్రబాబు.. ఇప్పుడు అతిగతి లేకుండా వదిలేశారంటూ మండిపడ్డారు. ఇంటింటికి పెన్షన్స్ ఇచ్చే విధానం పోయిందని.. వృద్దులు, వికలాంగులు ఎండలలో ఉంటూ ఇబ్బంది పడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన పెట్టు-బడిదారులు భయపెడుతున్నారని తెలిపారు. దావోస్ కు వెల్లిన చంద్రబాబు, లోకేష్ ఖాళీ చేతులతో వచ్చారు. ఏమైనా ప్రశ్నిస్తే రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఉచిత సిలెండర్ అన్నారు.. ఫ్రీ బస్ అన్నారు. అన్ని హామీల్లోనూ వెన్నుపోటు- పొడిచారు. నిరుద్యోగులకు భృతి, అమ్మకు వందనం, రైతులకు పీఎం కిసాన్ కిసాన్ ఇవ్వకుండా మోసం చేశారు. ఇంత చేతకాని ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఇచ్చిన హామీలను మొదటి సంవత్సరంలో ఇచ్చిన ఘనత వైసీపీది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో మొదట స్థానం తెచ్చింది సీఎం జగన్. రాష్ట్రంలో 22 శాతం జిడిపి రేట్ తగ్గిపోయింది. కూటమి వచ్చిన మొదటి ఏడాదిలోనే లక్షా యాబై వేళ కోట్ల అప్పులు చేశారు. ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు' అంటూ మండిపడ్డారు.

## అమరావతి మహిళలను కించపర్చడం దారుణం

**అమరావతి,జూన్7 ఆకాంక్ష** అమరావతి మహిళలను కించపరచడంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సీరియస్ అయ్యారు. అమరావతి మహిళలను అత్యంత దారుణంగా కించపరచడం నీచాతినీచం అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్ కు, ఆయన పేటీ-ఎం బ్యాచ్ కు ఇంత కన్నా మంచి మాటలే రావా. ఇంతలా విషం కక్కుతారా. చివరకు మహిళలను కించపరచడం వైసీపీ చిల్లర బుద్ధికి నిదర్శనం. సీఎం చంద్రబాబు చెప్పినట్టు- అమరావతి నిజంగానే దేవతల రాజధాని. రాజధానిని నిర్మించడానికి మేం చాలా రకాలుగా కష్టపడుతున్నాం. కానీ జగన్ బ్యాచ్ ఇలాంటి వాటితో వివాదాలు సృష్టిస్తున్నారు. అమరావతి మహిళల ఉసురు కారణంగానే 11 సీట్లకు పడిపోయారు. అమరావతి మహిళలను ఇంకా అవమానిస్తే ఆ పార్టీకి పుట్టగతులు ఉండవు. ఐదు కోట్ల మంది ఆంధ్రులకు అమరావతియే రాజధాని. మన రాజధాని మనకు ఎప్పటికీ ఉండిపోతుంది. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా అమరావతి ఆగదు. చంద్రబాబు హయాంలో కచ్చితంగా రాజధానిని కట్టి చూపిస్తాం. మాకు రాజధాని మహిళల గౌరవం ముఖ్యం. వైసీపీ వాళ్లకు ఇలా అవమానించడమే ముఖ్యం. వారికి ప్రజలు మరింత బుద్ధి చెప్పాలని అంటూ సత్యప్రసాద్ ఫైర్ అయ్యారు.

## అమరావతిపై వ్యతిరేకతే మా కొంప ముంచింది

### మాజీమంత్రిజోగి రమేశ్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి,జూన్7 ఆకాంక్ష** మాజీ మంత్రి జోగి రమేశ్ అమరావతి గురించి షాకింగ్ కామెంట్స్ చేశారు. వైసీపీ ఓటమికి అమరావతి కూడా ఒక కారణమే అంటూ చెప్పారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకువచ్చారని, కానీ అమరావతి ప్రజలకు అది నచ్చలేదు. అమరాతి కూడా మా ఓటమికి ఒక కారణమే. ఈ విషయాన్ని మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ దృష్టికి తీసుకెళ్తాం. జగన్ అమరావతికి వ్యతిరేకం కాదు. ఆయన సీఎం అయితే అమరావతిని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని అన్నారు. మా నాయకుడు జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటాం. చంద్రబాబు కూడా మేం చెప్పినట్టే విశాఖ ఆర్థిక రాజధాని అంటున్నారు. మేం ఆశించినట్టే ఇప్పుడు విశాఖను ఒక రాజధానిగా కూటమి ప్రభుత్వం చేసింది. అక్కడ కూడా పెట్టుబడులు వచ్చి అభివృద్ధి చేయాలన్నదే మా పార్టీ ఉద్దేశం. ఇదే విషయాన్ని జగన్ చాలా సార్లు చెప్పారు. అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతం కావొద్దన్నదే జగన్ ఉద్దేశం. అన్ని ప్రాంతాలకు న్యాయం చేయాలని ఆయన చూశారని అంటూ చెప్పుకొచ్చారు.



# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుతోనే భవిష్యత్

**కడప,జూన్7 ఆకాంక్ష** దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని పక్కన పెట్టరాదు. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ గతంలో నివేదిక ఇచ్చినా..దేశం కోసం వీటిని నిర్మించాల్సిందే. కేందప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్‌ఐఎన్‌ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో



నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాక మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించాలి. మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికను గురించి ప్రస్తావించలేదంటేనే కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది.. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడింది. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనలో కాలయాపన చేసింది. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు విరుద్దంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు.

# రాష్ట్రంలో గాడితప్పిన వ్యవస్థలు

- రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది
- రాష్ట్రపతి, ప్రధానికి ఫిర్యాదు చేస్తాం: సజ్జల

**అమరావతి,జూన్7 ఆకాంక్ష** ఏపీలో వ్యవస్థలు గాడి తప్పాయి.. రాష్ట్రంలో జరుగుతోన్న క్రైమ్, ప్రస్తుత పరిస్థితినిప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ దృష్టికి తీసుకెళ్తాం అని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.. పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను గుంటూరు రమేష్ హాస్పిటల్‌లో వైసీపీ నేతలతో కలిసి పరామర్శించిన సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ఏర్పాటై ఏడాది అయ్యింది. ఎన్నికలకుముందు మా పాలన డిఫరెంట్ గా ఉంటుందన్నారు. ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు. పోలీసు వ్యవస్థను ప్రైవేటు- ఆర్మీలా తయారు చేసి ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారు.. తప్పుడు కేసులు పెడుతున్నారు.. రోజూ పది తప్పుడు కేసులు పెడుతున్నారంటూ విమర్శించారు. అరాచక శక్తులు, గూండాలు చేసే పనులు వీళ్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆర్గనైజ్డ్ గా క్రైం చేస్తున్నారు. క్రిమినల్ గ్యాంగ్‌కు యూనిఫారం వేసినట్లుంది ఈ వ్యవహారం అంటూ సంచలన ఆరోపణలు చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ఇక, లక్ష్మీనారాయణ ఏ పార్టీ అన్నది కాదు.. కులాన్ని తీసుకొచ్చారు. అసలు డీఎస్పీకి సివిల్ మ్యాటర్ లో ఏం పని..? అని ప్రశ్నించారు.. ఫ్రెండ్లీ పోలీస్ మరిచి యాభై ఏళ్లక్రితం ఎమర్జెన్సీకి తీసుకెళు _న్నారని విమర్శించారు. రక్షించాల్సిన వారే అరాచక శక్తి అయితే ఎవరు ఏం చెయ్యగలరు..? అని ఆవేదన వ్యక్తం చేశారు.. శాతవసహన కాలేజీని అర్ధరాత్రి కూలగొట్టాల్సిన అవసరం ఏంటి..? దీని వెనుక టీ-డీపీ నేత ఉన్నారన్న ఆయన.. సంఘవిద్రోహక శక్తుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు. నిజాయితీ ఉన్న పోలీసులు లూప్ లైన్ లో ఉన్నారు. వ్యవస్థ గాడి తప్పింది.. అయినా, ఒక్కరిపై



చర్యలు లేవు.. పోలీసులే పంచాయతి చేస్తారు... శిక్షలు కూడా వాళ్లే వేస్తారు అంటూ మండిపడ్డారు. మరణవాంగ్మూలం కంటే ఏది ఎక్కువ కాదు.. లక్ష్మీనారాయణ స్వయంగా పోలీసుల వేధింపుల గురించి చెప్పారు.. కృష్ణవేణి, సుధారాణిలను వేధించారు. ఆర్గనైజ్డ్ అరాచకానికి చట్టాన్ని కాపాడే పోలీసులను అడ్డం పెట్టు-కున్నారు.. ఇంత కన్నా దిగజారేది లేదు అంటూ ఫైర్ అయ్యారు సజ్జల.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు పరిస్థితి గమనించాలి.. అదుపుతప్పుతున్న వ్యవస్థలు రేపు మరింత డేంజర్ అవుతాయని హెచ్చరించారు. లక్ష్మీనారాయణ ఘటపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి.. తప్పులకు పాల్పడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. తప్పుడు కేసులు, వేధింపులపై కోర్టులు, మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు.. ఇక, ప్రధాని మోడీ, రాష్ట్రపతి దృష్టికి రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు తీసుకెళ్తాం అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు..

# ఎఐజి ఆస్పత్రిలో స్వల్ప అగ్నిప్రమాదం



**హైదరాబాద్,జూన్7 ఆకాంక్ష** హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు- ఫైర్ సిబ్బంది కూడా విచారణకు ఆదేశించారు. ఇదే ఆస్పత్రిలో గత కొద్దిరోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శిం చేందుకు బీఆర్‌ఎస్‌కు చెందిన రాజకీయ నేతలు ఆస్పత్రికి వచ్చి వెళ్తున్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఉదయం ఆస్పత్రికి వచ్చి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు. మాగంటి గోపీనాథ్‌కు అందుతున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వచ్చి వెళ్లిన కాసేపటికే అగ్నిప్రమాదం చోటు చేసుకోవడం సంచలనంగా మారింది. మాగంటిని పరామర్శించేందుకు బీఆర్‌ఎస్ నేతలతో పాటు- కాంగ్రెస్ నేతలు కూడా ఆస్పత్రికి వస్తున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. అయితే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉంది. అపస్మారస్థితిలో ఉన్న ఎమ్మెల్యేకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందజేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆయనకు ఛాతినొప్పి రావడంతో కుటు-ంబసభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు సీపీఆర్ చేశారు. ఆ తరువాత వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందజేస్తున్నారు. నిన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా ఆస్పత్రికి వచ్చి ఎమ్మెల్యే కుటుంబసభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

# రాష్ట్రంలో బ్రాహ్మణులపై దౌర్జన్యాలు

**విజయవాడ,జూన్7 ఆకాంక్ష** రాష్ట్రంలో బ్రాహ్మణులపై దౌర్జన్యాలు పెరిగిపోయామని.. బ్రాహ్మణులను కూటమి ప్రభుత్వం బలహీనులుగా చూస్తోందంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. అందుకు నిదర్శనమే విజయవాడలో శాతవాహన కాలేజీ కూల్చివేతేనన్నారు. కాలేజీని కూల్చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. ప్రభుత్వం సమాధానం చెప్పాలంటూ విష్ణు డిమాండ్ చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్లు- సైతం శిథిలాల కింద ఉండి పోతే ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. ఇదే కేసుకు సంబంధించి టీ-డీపీ ఎమ్మెల్సీ.. కాలేజీ ప్రతినిధిని కిడ్నాప్ చేశారు.. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదని మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీకి చెందిన ఐదు ఎకరాల భూమిని కబ్జా చేయటానికే ఇలా దౌర్జన్యం చేశారు. కోర్టు తీర్పు ఉందని ఎలాంటి దౌర్జన్యమైనా చేస్తారా?. బ్రాహ్మణులు బలహీనంగా ఉన్నారని ఇలాంటి దాడులు చేస్తారా?. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కాలేజీల మీద కూడా చూపిస్తారా?. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దీనికి సమాధానం చెప్పాలన్నారు. అక్రమంగా భూములు లాక్కుంటే లోకేష్ ఏమీ మాట్లాడరా?. బ్రాహ్మణులను బలహీనులుగానే చూస్తారా?. పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు కూడా నమోదు చేయలేదు. దీన్ని వైఎస్సార్‌సీపీ సీరియస్‌గా తీసుకుంటుంది. మా హయాంలో ఎప్పుడూ ఇలాంటి దారుణాలు జరగలేదు. విజయవాడలో దౌర్జన్యం రాజ్యమేలుతోంది. కిడ్నాప్ చేసిన వారి మీద, కాలేజీని ధ్వంసం చేసిన వారిపై న్యాయ పోరాటం చేస్తాంఅని మల్లాది విష్ణు హెచ్చరించారు.




# మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్

- రాహుల్ ఆరోపణలపై ఇసి తీవ్ర స్పందన
- ఇది నిరాధార ఆరోపణలని వెల్లడి




**న్యూఢిల్లీ,జూన్7 ఆకాంక్ష** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం అని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఇదే తరహాలో త్వరలో బిహార్‌లో జరుగనున్న ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో షేర్ చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందన్నారు. ఐదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని రాహుల్ పేర్కొన్నారు. తొలి దశలో ఎన్నికల సంఘంలో రిగ్గింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని.. ఎలక్టోరల్ రోల్‌కు నకిలీ ఓటర్లను జోడిస్తారని ఆరోపించారు. ఆ తర్వాత బోగస్ ఓట్ల ఆధారంగా బీజేపీ గెలుస్తుందని, ఆధారాలను దాచిపెడుతారని విమర్శించారు. రిగ్గింగ్‌ను మ్యాచ్ ఫిక్సింగ్‌తో పోల్చారు. చీటింగ్ చేసిన పార్టీ గెలుస్తుందని, కానీ దాని వల్ల వ్యవస్థలన్నీ నష్టపోతాయన్నారు. ప్రజల్లో విశ్వాసం నాశనం అవుతుందన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ .. త్వరలో బీహార్ ఎన్నికల్లో జరుగ బోతోందన్నారు. మ్యాచ్ ఫిక్స్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్య దేశానికైనా విషం లాంటిందని వ్యాఖ్యానించారు.

# నేటినుంచి రెండ్రోజులు పాటు చేపమంది



**హైదరాబాద్,జూన్7 ఆకాంక్ష** బత్తిన సోదరుల ఆధ్వర్యంలో నేటి నుంచి చేప మందును పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మృగశిరకార్తె సందర్భంగా ఈ కర్యక్రమం ఏటా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ మందును పంపిణీ చేసేందుకు భారీగా ఏర్పాట్లు- చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు 32 కౌంటర్లను ఏర్పాటు చేశారు. మృగశిర కార్తె సందర్భంగా ఉబ్బసం వ్యాధిగ్రస్తుల కోసం ప్రతి యేటా బత్తిని కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించే చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించేందుకు జిహెచ్ఎంసి, మత్స్యశాఖ, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ తదితర శాఖ ల అధికారులు సమన్వయంతో చేప మందు కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు- పూర్తిచేశారు. చేపమందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేప మందు కోసం లక్షలాది గా తరలివచ్చే అవకాశం ఉన్నందున లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. చేప మందు పంపిణీ కోసం లక్షన్నర చేప పిల్లలను అందుబాటులో ఉంచనున్నట్లు- మత్స్యశాఖ అధికారులు పేర్కొన్నారు.అయితే, ఐదు లక్షల మంది చేపమందు చేసుకునేందుకు రావచ్చుని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు- చేస్తున్నట్లు- బత్తిన సోదరులు, అధికారవర్గాలు పేర్కొంటున్నారు. వందలాది మంది ఉత్తర భారతీయులు చేప మందు కోసం 2 రోజుల ముందుగానే ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుని, చేపమందు కోసం ఏర్పాటు- చేసిన షెడ్లలో సేద తీరుతున్నారు. దీంతో వివిధ స్వచ్ఛంధ సంస్థలు ఇతర రాష్ట్రాల నుండి చేప మందు కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు తరలివచ్చిన అస్తమా రోగులు, వారి సహాయకులకు భోజన సదుపాయం కల్పిస్తున్నాయి. మొత్తం 32 కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి సన్నాహాలు చేస్తుండగా, మహిళలు, పురుషులకు వేర్వేరుగా క్యూ లైన్‌లు ఏర్పాటు- చేసి, వృద్ధులు, వికలాంగులు, చిన్నారులతో పాటు- విఐపిలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి ఏర్పాట్లు- చేస్తున్నారు. చేపమందు పంపిణీ సందర్భంగా ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు- చేయడంతో పాటు- పారిశుద్ధ నిర్వహణ కోసం 3 షిఫ్టుల్లో 300 మంది పారిశుద్ధ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి షిఫ్టుకు 100 మంది పారిశుద్ధ సిబ్బందితో నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించనుండగా, జలమండలి అ ధికారులు లక్షలాది మంచినీటి ప్యాకెట్ల పంపిణీ కోసం ఏర్పాట్లు- చేశారు. అన్ని ప్రధాన ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు.

# ప్రతి ఒక్కరి సంక్షేమమే బీజేపీ ధ్యేయం



**విజయవాడ,జూన్7 ఆకాంక్ష** ప్రతి ఒక్కరి సంక్షేమమే బీజేపీ ధ్యేయం అని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో బీజేపీ జిల్లా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటి నుండి ఆగష్టు 5 వరకు విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు- సీడ్ బాల్ తయారీ చేయాలన్నారు. జూన్ 23 శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ప్రతి పోలింగ్ బూతులో పుష్పాంజలి ఘటించాలన్నారు. జూన్ 25 నాటికి ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తి అయ్యాయి. క్రూరత్వం, ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన, చీకటి జ్ఞాపకాలు ఇప్పటికీ మన దేశంలో అలాగే ఉన్నాయి. మానవ హక్కుల ఉల్లంఘన జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి మాత్రం ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధినే ధ్యేయం. ప్రతిజిల్లాలో ప్రొఫెషనల్ సమావేశం, ఎగ్జిబిషన్ జూన్ 11, 12 లలో నిర్వహించాలి. ప్రతి మండలంలో వికసిత్ భారత్ సంకల్ప సభ జూన్ 13,14,15 తేదీలలో నిర్వహించాలి. నగరాల్లో వీధుల్లోని రచ్చబండల వద్ద జూన్ 16,17,18 తేదీల్లో నిర్వహించాలి. ఇంటింటి ప్రచారం జూన్ 15 నుండి 20 వరకు చెయ్యాలి' అంటూ తెలిపారు.



# అవాస్తవాలు ప్రచారంలో ముందున్న రాహుల్

## మహారాష్ట్ర ఎన్నికలపై వ్యాఖ్యలు దుర్మార్గం మండిపడ్డ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్



**ముంబై,జూన్7 ఆకాంక్ష** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఉద్దేశిస్తూ కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. దీంతో ఆయనపై భాజపా తీవ్ర విమర్శలు చేస్తోంది. తాజాగా రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ రాహుల్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ రాష్ట్ర ఓటర్లను అవమానించారని,. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. క్షేత్రస్థాయిలోని వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలి. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం ఆయన అలవాటుగా మార్చుకున్నారు. తాను ఏం మాట్లాడుతున్నారో అతడికైనా అర్థం అవుతోందా..అని ప్రశ్నించారు. తప్పుడు ప్రచారం మానుకోకపోతే ఆయన పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. వారి తీరు ఇలాగే కొనసాగితే ఎప్పటికీ గెలవలేరు. ఈ విషయాన్ని రాహుల్ అర్థం చేసుకోవాలి. ఇకనైనా మేలుకోండి అంటూ హెచ్చరించారు. గతంలో ఆయన చేసిన అసత్య ప్రచారంపై స్పందించిన ఎన్నికల కమిషన్ సాక్ష్యాధారాలతో అవన్నీ అసత్యాలని నిరూపించింది. గత ఎన్నికల ఓటర్ల జాబితాను తాజాగా విడుదల చేసింది. అసత్యాలు మాని ప్రజలకు మంచి చేసేందుకు కృషి చేయండని ఫడణవీస్ సూచించారు. కాగా.. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కమలం పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. నకిలీ ఓటర్ల నమోదు, పోలింగ్‌లో అవకతవకలు, ఆధారాలను దాయడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. భాజపా ఎందుకు అలా ప్రవర్తించిందో అర్థం చేసుకోవడం పెద్ద కష్టం కాదని.. రిగ్గింగ్ అనేది మ్యాచ్ ఫిక్సింగ్ లాంటిదని వ్యాఖ్యానించారు. మోసం చేసే పార్టీ ఆటలో గెలవొచ్చు.. కానీ అలాంటి విజయం వ్యవస్థలను దెబ్బతీస్తుందని రాహుల్ అన్నారు. మహారాష్ట్ర వలే బిహార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కానుందని విమర్శించారు. దీనిపై స్పందించిన భాజపా రాహుల్‌కు కౌంటర్ ఇచ్చింది.



# నా మాటలకు కట్టుబడి ఉన్నా ఇసికి మరోమారు రాహుల్ సమాధానం



**న్యూఢిల్లీ,జూన్7 ఆకాంక్ష** మహారాష్ట్రలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందంటూ రాహుల్ గాంధీ శనివారం నాడు సంచలన ఆరోపణలు చేశారు. అయితే ఆయన ఆరోపణలు నిరాధారమని ఎన్నికల కమిషన్ కొట్టిపారేసింది. ఈసీ స్పందించిన కొద్దిసేపటికే తిరిగి రాహుల్ స్పందించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన కీలక డేటాను బహిరంగం చేయాలని ఈసీని డిమాండ్ చేశారు. తీవ్రమైన అంశాలపై ఎగవేత ధోరణిలో ఈసీ స్పందించిందని, కమిషన్ తన విశ్వసనీయతను పునరుద్ధరించుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.


# ఢిల్లీ సిఎంను బెదిరించిన వ్యక్తి అరెస్ట్



**న్యూఢిల్లీ,జూన్7 ఆకాంక్ష** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తానని బెదిరించిన శ్లోక్ త్రిపాఠి అనే వ్యక్తిని ఢిల్లీ పోలీసులు, ఘాజియాబాద్ పోలీసులు సంయుక్త ఆపరేషన్‌లో అరెస్టు చేశారు. అతడు తాగిన మత్తులో, భార్యతో గొడవ పడిన నేపథ్యంలో అలా అన్నట్టు- ప్రాథమిక దర్యాప్తులో వెల్లడయింది. నిందితుడిని కొత్వాలి ప్రాంతంలో పట్టు-కున్నారు. కాగా నిందితుడి లొకేషన్ పంచవటి ప్రాంతంలో గుర్తించారు. బెదిరింపుకు ఉపయోగించిన సిమ్ అడ్రస్ గోరఖ్‌పుర్‌కు చెందింది, పైగా అది అతడి బంధువు పేరిట తీసుకున్నదని వెల్లడయింది. శ్లోక్ త్రిపాఠి ఇదివరలో ఘాజియాబాద్ కోర్టులో పనిచేశాడు. ప్రస్తుతం అతడు మీరట్‌లో ఎల్ఎల్‌బి డిగ్రీ చేస్తున్నాడు. పోలీసుల కథనం ప్రకారం అతడు 2020లో వివాహం చేసుకున్నాడు. అతడి భార్య అతడికి దూరంగా ఢిల్లీలోని నరేలాలో వేరుగా ఉంటోంది. నిందితుడు ఆమెను వేధించేవాడని సమాచారం. అతడిని అరెస్టు చేశాక ఘాజీయాబాద్ పోలీసులు అతడిని ఢిల్లీ పోలీసులకు అప్పగించారు. వారు తమ కస్టడీలో అతడిని గట్టిగా విచారిస్తున్నారని సమాచారం.

# మేయర్ విజయలక్ష్మికి ఫోన్ బెదరింపులు

**హైదరాబాద్,జూన్7 ఆకాంక్ష** జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఫోన్ చేసి ఓ దుండగుడు వేధించాడు. అర్ధరాత్రి ఫోన్‌లు చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. మేయర్‌తో పాటు-, ఆమె తండ్రి కేశవరావు అంతు చూస్తానంటూ వాయిస్ మెసేజ్‌లు పెట్టాడు. బోరబండలో ఇటీ-వల ఆత్మహత్యకు పాల్పడిన సర్దార్‌కి చెందిన వ్యక్తిగా చెప్పుకొచ్చాడు. అసభ్యకరమైన పదజాలంతో బెదిరిస్తున్నాడంటూ మేయర్ పీఆర్‌వో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న బంజారాహిల్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




# సింగిల్ డెస్క్ పోర్టల్ దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయండి

**నంద్యాల, ఆకాంక్ష :-** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రమోషన్ కమిటీ (డి ఈ పి సి) సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, ఎల్డిఎం రవీందర్ కుమార్, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ 65 దరఖాస్తులు అందగా సింగిల్ డిస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 53 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఉన్న 12 దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలోగా తగిన పరిష్కారం అందించాలని పర్యావరణ, ఫ్యాక్టరీస్ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలకు అందజేయాల్సిన ప్రోత్సాహకాలకు సంబంధించి పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ విద్యుత్తు, సేల్ టాక్స్ తదితర రైతుల క్రింద జిల్లాలో ఉత్పాదన సేవా రంగంలోని 16 యూనిట్లకు 31.85 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, రవాణాశాఖ అధికారి ఐశ్వర్య రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.